

2 లో

ఘనంగా పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 25 ఏప్రిల్, 2024 | పేజీలు : 04

# సెంటినరీ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలపై మంత్రికి వినతి

షాపింగ్ కాంప్లెక్స్ ను స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించిన మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరి మండల కేంద్రములో మంథని పెద్దపల్లి ప్రధాన రహదారి లోని సెంటినరీ కాలనీ వివిధ షాపుల యాజమానులు మంత్రి శ్రీధర్ బాబుకు షాపింగ్ కాంప్లెక్స్ సమస్యలు వివరించగా బుధవారం మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా షాపింగ్ కాంప్లెక్స్ వద్దకు వెళ్లి పరిశీలించారు. రోడ్డు పనులు విస్తరణ జరుగుతున్నందున రోడ్డు ఏత్తుగా ఉన్నందున షాపులు కిందికీ ఐనందున షాపులు ఎత్తు పెంచుకోనుటకు మరియు విద్యుత్తు లైన్ ను షాపులకు అడ్డులేకుండా మార్చుటకు మంత్రికి విన్నవించగా సింగరేణి RG Ill జీయం సుధాకర్ రావుతో ఫోన్ మాట్లాడి తమ షాపింగ్ కాంప్లెక్స వారి సమస్యలను పరిష్కరించే దిశగా షాపులకు అనుమతి ఇవ్వాలని మంత్రి శ్రీధర్ బాబు జియం ను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ షాపు ల యాజమానులు మంత్రి శ్రీధర్ బాబుకు శాలువాతో సన్మానం చేశారు. మంత్రి వెంట రామగిరి ఎంపీపీ ఆరేల్లి దేవక్క కొమురయ్య కాంగ్రెసు నాయకులు తోట చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, నియోజకవర్గయూత్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ ,టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం, బ్రహ్మచారి, తదితరులు పాల్గోన్నారు.

# ఓటుహక్కు అందరి బాధ్యత..




అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లా :** ఓటుహక్కు వినియోగం అందరిభాద్యత అని స్వీప్ అద్వర్యంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు.స్వీప్ సిస్టర్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ అద్వర్యంలో కలెక్టర్ అనురాగ్‌జయంతి ఆదేశాల మేరకు సిరిసిల్లా లోని సఖి కేంద్రంలో ఐఓట్ ఫర్ ష్యూర్ ఓటు హక్కు నాభాద్యతపై దివ్యాంగులకు అవగాహన కల్పించారు.అనంతరం అధికారులు ఓటర్ హెల్ప్‌లైన్ సాక్ష్యం ఆప్ పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు హోం ఓటింగ్ సదుపాయంపై వివరించారు.కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అడిషనల్ డీఆర్‌డీవో గొట్టె శ్రీనివాస్,డీడబ్ల్యూవో లక్ష్మి రాజం,పలువురు పాల్గొన్నారు.

# అనుమతిలేని చిట్‌ఫండ్ సంస్థలను నమ్మవద్దు..

రాజన్నసిరిసిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లా/ఎల్లారెడ్డిపేట :** అనుమతిలేని చిట్‌ఫండ్ సంస్థలను నమ్మవద్దు.. రాజన్నసిరిసిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంతో పాటు పోతిరెడ్డిపల్లి,అగ్రహారం గ్రామలలో సుమారు 800మందికి పైగా సభ్యులకు నచ్చచెప్పి యునిక్ చిట్‌ఫండ్ అండ్ ఫైనాన్స్ కంపనీలను నమ్మి జనం మోసపోయారని భాధితులు ఎల్లారెడ్డిపేట పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయాలని కోరారు.జక్కులలక్ష్మి పాలసీ టర్మ్ తేది26.02.2024తో ముగియగా తనకు ఇవ్వవలసిన డబ్బులు ఇవ్వమని ఎజంట్ సునీల్ ను అడగగా అతను స్పందించక పోగా నాకేమి తెలువదని కంపనీకి సంబంధం ఉంటుందని నేను కేవలం ఎంజట్‌నని సిరిసిల్లా వెళ్ళమని చెప్పాడు,వారు అదే బ్రాంచిలో అడగగా అతను మీ ఏజంట్‌కు సంబంధం అని తేల్చేసి చేతులు దులుసుకున్నారు.భాధితులను బెదిరించిపంపగా సునీల్,సరిత డబ్బులు వస్తాయని నమ్మపలికి తప్పించుకు తిరుగుతున్నాడు.భాధితులు ఎల్లారెడ్డిపేట పోలీసులకు పిర్యాదు చేయగా స్పందించి నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్ అన్నారు.యునిక్ సంస్థలో డిపాజిట్



చేసిన వారు ఉంటే స్థానిక పోలీసులకు పిర్యాదు చేయవచ్చని సూచించారు.పలుగ్రామాలలో పలు సంస్థలలో అనుమతులు లేకుండా చిట్‌ఫండ్‌లు నడుస్తున్నాయని తమదృష్టికి వచ్చిందని వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసు భాస్ హెచ్చరించారు.ఎవరైన భాధితులు చిట్‌ఫండ్,ఫైనాన్స్ నిర్వహిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ



వివరాలు మెయిన్‌లో...

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు

ప్రజాపక్షం/బోథ్ : నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బోథ్ మండలం కౌఠ(బి) గ్రామానికి చెందిన సుమారు 30 మంది ముదిరాజ్ సంఘం నాయకులు బోథ్ నియోజక వర్గ ఇంచార్జి ఆడె గజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజు రెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో జగిత్యాలకు 25వ ర్యాంకు

ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి : ఇంటర్ ఫస్ట యర్ ఫలితాల్లో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 51.69 శాతంతో 25వ సానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 5717 మంది పరీక్ష రాయగా...2955 మంది పాసయ్యారు. 2433 మంది బాలురకు గాను 876 మంది (36) శాతం పాస వ్వగా...3284 మంది బాలికలకు గాను 2079 మంది (63.31) శాతంతో పాసయ్యారు.

## బిజెపిలో చేరిన రైతు నాయకులు



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన జిల్లా రైతు నాయకులు బద్దం శ్రీనివాస్ రెడ్డి, గుజ్జుల నర్సారెడ్డిలు బుధవారం నిజామాబాద్‌లో బిజెపి పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ ఎంపి ధర్మ పురి అరవింద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరగా, ఎంపి అరవింద్ కండువా కప్పి ఆహ్వానించారు.

## ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలి



ప్రజాపక్షం/మల్లాపూర్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతు లకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలని జిల్లా అడిషనల్ కలె క్టర్ రాంబాబు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ముత్యంపేట పిఎసిఎస్, ఐకెపి ఆధ్వ ర్యంలో షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం సంద ర్శించారు. ఎఫ్ఏ క్యూ ప్రకారం తూకం వేసిన బస్తాలను వెనువెంటనే రైస్‌మిల్లులకు తరలించా లని, రైతుల నుండి ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను తీసుకుని వెంటనే ఓపిఎంఎస్ నందు వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

## రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన మెట్‌పల్లి విద్యార్థి...

ప్రజాపక్షం/మెట్ పల్లి : పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు మ్యాన శ్రీనివాస్, జయ లక్ష్మి ల కుమారుడు మ్యాన మణితేజ, బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఎంపీసీ ఫస్టియర్ ఫలి తాలలో రాష్ట్రస్థాయి మార్కులు 470 మార్కులకు 467 మార్కులను సాధించాడు. ఈ సందర్భంగా మ్యాన మణితేజ ని పట్టణ పలువురు ప్రజలు అభి నందించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్‌టియు టిఎస్‌తోనే సాధ్యం



ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : ఉపాధ్యాయ సమ స్యల పరిష్కారంలో పిఆర్‌టియు ముందంజలో ఉంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు జగిత్యాల జిల్లా కొడిమ్యాల్ మండలం కొనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పైడిపల్లి సత్యనారాయణరావు పదవి విర మణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల మూడు సంవత్సరాల సర్వీస్ పెంపు పిఆర్‌టిటీతోనే సాధ్యమైందని సిపిఎస్ రద్దు చేసిన ఓపిఎస్ పునరుద్దరించే వరకు పిఆర్టియు పోరాటం చేస్తుందని ఎన్నికల అనంతరం పండితుల అప్గ్రేడేషన్ కూడా పూర్తి అవుతుందని సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి ఎంఈ వోలు డైట్ రూల్స్ సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు సేవలను కొని యాడారు. అనంతరం వారిని ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, బోయినిపల్లి ఆనంద రావు, కరీంనగర్ పిఆర్‌టియు అధ్యక్షులు ముస్కు తిరు పతిరెడ్డి, పెన్షనరు సంఘం జిల్లా కార్యదర్శి కరబూజ రవీందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, సభాధ్యక్షులు వ్యవహరించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమేష్ వ్యాఖ్యాతగా బొమ్మ సురేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జమీల్, శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, ఏబీఎన్ రాజు, మహేష్, ప్రశాంత్‌రెడ్డి, బొమ్మకంటి శ్రీనివాస్, గోవర్ధన్, ప్రసాద్ , మల్‌రెడ్డి, రత్నాకర్, విజయరావు, ఉపాధ్యా యులు విద్యార్థులు గ్రామస్తులు సత్యనారాయణ రావు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజన్ ఉన్న వినోద్ కుమార్‌తోనే కరీంనగర్ అభివృద్ధి




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : విద్యావంతుడు, ప్రజా సమస్యలపై కొట్లాడే దమ్మున్న నాయకుడు, ఆప దలో అండగా కొండంత ధైర్యం చెప్పే మనసున్న నాయ కుడు బోయినపల్లి వినోద్ కుమార్‌ను కరీంనగర్ ఎంపిగా గెలిపించాలని బిఆర్ఎస్ విద్యార్థి ఉద్యమ నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి, జక్కుల నాగరాజు యాదవ్, భూక్య తిరుపతి నాయక్, కెంసారం తిరుపతి, సుధగోని శ్రీనాథ్‌గౌడ్‌లు అన్నారు. బిఆర్ఎస్ కరీంనగర్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరపున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి సంజయ్ కేవలం మత రాజకీయాలు చేస్తుంటా రని, అభివృద్ధిపై బండి సంజయ్‌కి అసలు సోయి లేద న్నారు. విద్యార్థులు, యువత మేల్కొని పార్లమెంటులో ప్రశ్నించే గొంతుకయినటువంటి బోయినపల్లి వినోద్‌కు మార్‌నే భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కరీంనగ ర్‌కు బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమ యంలో వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చి హైదరా బాద్ మహానగరంతో పోటీ పడే విధంగా అభివృద్ధి చేశా రన్నారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృ ద్ధిపై విజన్ కలిగిన వ్యక్తి వినోద్ కుమార్ మాత్రమేన న్నారు. బండి సంజయ్ ఐదేళ్ల పదవి కాలంలో ఒక్క బడి కానీ గుడి కానీ తేలేదన్నారు. వినోద్ కుమార్ వస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. బడుగు బలహీన నిరు పేద వర్గాల ప్రజలకు వినోద్ అండగా ఉంటారన్నారు.

## ఘనంగా పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణం...



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణం అంగరంగ వైభ వంగా సాగింది.బుధవారం ముదిరాజు మండల అధ్యక్షులు దేశాయిని అంజనే యులు అధ్వర్యంలో ఆలయకమిటి భక్తులు పాల్గొని భక్తులు మొక్కులు చెల్లించుకుని పెద్దమ్మపెద్దిరాజుల కృపకు పాత్రులయ్యారు.గ్రామ పురో హితులు రాచర్లకృష్ణమూర్తి శర్మ,పెద్దమ్మ అలంకరణ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.ఎల్లమ్మ ఆలయం నుండి శ్రీ పెద్దమ్మ దేవాలయం వరకు సుమారు 200 మందికి పైగా మహిళలు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు నిర్వహించారు.దారి పొడవున పోత రాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలు గ్రామస్థు లను ఎంతగానో ఆకట్టుకున్నాయి.పెద్దమ్మ కళ్యాణో త్సవం సందర్భంగా ముదిరాజు సంఘాల రాష్ట్ర ప్రతి నిధి పర్శహన్మాండ్లు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పదివేల నూటపదహారు, సింగిల్విండో ఐదు వేల నూటపదహారు రూపాయలను కానుకలను చెల్లించి నట్లు చెప్పారు. కాంగ్రెస్ నాయకులు సద్దిలక్ష్మారెడ్డి, దొమ్మాట నర్సయ్య, బాల్‌రెడ్డి, గండికోటరవి, శ్యామ మంజుల, పర్శరాములు, ముదిరాజు కులసంఘాల ప్రతినిధులు పాల్గొని కళ్యాణం విజయవంతం చేశారు.

## ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు టాప్

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు బుధవారం రోజున విడుదల చేసిన ఇంటర్మీడి యట్ పరీక్షా ఫలితాల్లో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయ దుంధుభి మోగించారు. ఎంపిసి ద్వితీయ సంవత్స రంలో పి. అనన్య 970/1000 ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో ఏ. రుషిక961/1000, అలాగే బైపిసి ద్వితీయ సంవత్సరంలో డి. చందన 945/1000 ప్రథమ స్థానంలో, ఎస్. హారిక 937/1000 ద్వితీయ స్థానం సాధించగా, సిఈసి ద్వితీయ సంవత్సరంలో ప్రథమ స్థానంలో టి. శ్రీయ 911/1000, ద్వితీయ స్థానంలో బి. నిఖిత 876/1000, హెచ్ఈసి ద్వితీయ సంవత్సరంలో ఎం.డి. ఇర్ఫాన్ 874/1000 ప్రథమ స్థానం సాధిం చారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసిలో ఏ. సౌజన్య 453/470 ప్రథమ స్థానం సాధించగా, ఏ. రజిత 445/470 ద్వితీయ స్థానంలో, బైపిసిలో పి. సింధూ 423/440 ప్రథమ స్థానం సాధించగా, ద్వితీయ స్థానంలో ఎన్. ధరణి 380/440, సిఈసి లో టి. గంగోత్రి 421/500 ప్రథమ స్థానం సాధించగా, టి. వర్షిణి 362/1000 ద్వితీయ స్థానం సాధించారు. హెచ్ఈసి ప్రథమ సంవత్సరంలో బి. వరుణ్ 340/500 మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలను అందించారు. మంచి మార్కులు సాధించి విజయ దుంధుభిని మోగించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సి పాల్ ఏ. సంజీవ్, అధ్యాపకులు, తల్లిదండ్రులు ప్రతినిధులు అభినందించారు.

## కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

ప్రజాపక్షం / హుజురాబాద్ : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్ట ణంలోని కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. బుధవారం ప్రకటించిన తెలం గాణ ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎంపిసి మొదటి సంవత్సరంలో 470 మార్కులకు 466 మార్కులతో బాషబోయిన ప్రణీత, గుండేటి నాగలక్ష్మి ప్రసన్న డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. బైపిసి విభాగంలో 440 మార్కులకు 435 మార్కులతో జంపాల హర్షిణి డివిజన్‌లో రెండవ స్థానంలో, సిఈసి విభాగంలో 500 మార్కులకు తంగెళ్ల వైష్ణవి 457 మార్కులు సాధించింది. అలాగే ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు 984 మార్కులతో మోతె జీవన లక్ష్మి, సిహెచ్ అమూల్య డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. 983 మార్కులతో షగుఫ్తానాస్ ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపిసి ద్వితీయ సంవత్సరంలో సోఫియా తర ణమ్ 976 మార్కులు, సిఈసి విభాగంలో సబియా ఫారుక్ 969 మార్కులు , జక్కుల రాధిక 963 మార్కులు సాధించారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మారబో యిన వేణు మాధవ్, కళాశాల డైరెక్టర్లు చల్లల్ల రాజేశ్వర్ రెడ్డి, కవ్వ ప్రవీణ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

## మానవత్వం చాటుకున్న ఎంఎల్ఏ కౌశిక్‌రెడ్డి.



ప్రజాపక్షం/హుజురాబాద్ : కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో బుధవారం వివిధ వివాహ కార్యక్రమాలకు హాజరయ్యేందుకు నియోజక వర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెళ్తుండగా, రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని గమ నించారు. వివరాలు తెలుసు కుని దగ్గరుండి ఆసుపత్రికి తర లించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మర్రిపల్లి గూడెం నుండి కన్నూరుకు వెళ్తుండగా, ట్రాక్టర్ ఢీకొట్టిన ప్రమాదంలో మధు అనే యువకుడు తీవ్రంగా గాయపడి ఉండటాన్ని గమనించారు. వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి, హుటాహుటినా సంఘటన స్థలానికి వెళ్లి, ప్రమాదంలో గాయపడిన మధును తానే స్వయంగా పట్టుకుని వాహనంలో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత డాక్టర్‌కు ఫోన్ ద్వారా కోరారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మానవతా దృక్పథానికి నియోజకవర్గంలోని ప్రజలంతా అభినందనలు తెలిపారు.

## ముదిరాజ్ మహాసభ బాధ్యులకు ఘన సన్మానం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : నూతనంగా ఎన్నికైన తెలం గాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేష్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షు డిగా పండుగ బాలు ముదిరాజ్‌లను కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనమం డలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరై గుర్రాల మల్లేశం, పండుగ బాలులకు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ దినేష్, కెడిసిసిబి జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, కరీంనగర్ మార్కెట్ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, రైతు సమన్వయ సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుడెల్లి తిరు పతి, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పండుగ నాగరాజు, పట్టణ ఏడు ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు కోలకాని నరసయ్య, మాజీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు పోలు లక్ష్మ న బండారి నరేందర్, రెడ్డి సురేష్, చీకట్ల రాజశేఖర్, బాషవేణి భాను, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కోడి అంతయ్య, ప్రతాప్, హుస్నా బాద్ నియోజకవర్గ ఇంచార్జి చొప్పరి శ్రీను, బిక్షపతి పాల్గొన్నారు.

## పేటను సందర్శించిన డిపిఒ



**ప్రజాపక్షం /రామగిరి :** పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి లత రామగిరి మండలం బుధవారం పేట గ్రామాన్ని ఆకస్మికంగా బుధవారం సందర్శించారు. గ్రామంలో త్రాగునీటి వసతలను పరిశీలించి మిషన్ భగీరథ నీటిని సక్రమంగా వినియోగించాలని సూచించారు. పారిశుధ్య పనుల నిర్లక్ష్యం చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామంలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఎండాకాలం దృష్ట వడగాలులు తీవ్రంగా ఉన్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మంథని డివిల్పిఓ శంకర్, రామగిరి మండల ఎంపీఓ సమ్మిరెడ్డీ, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

## తాగు నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించవద్దు



**ప్రజాపక్షం/ముత్తారం :** వేసవి దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించవద్దని మిషన్ భగీరథ ఇఇ శ్రీనివాస్ అధికారులకు సూచించారు. ముత్తారం మండల కేంద్రంలో బుధవారం ఆయా కాలనీలను ఆయన సందర్శించారు. అంతర్గత పైప్లాన్ లీకేజీల సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, నీటి సరఫరాలో సమస్యల లేకుండా చూడాలని, అంతేకాకుండా మండలంలో ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మిషన్ భగీరథ శుద్ధ జలాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి సంతోష్, ఎఈ ప్రణవ్ ఉన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**ప్రజా పక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు సత్ఫలితాలను సాధించినట్లు ఎస్ ఓ కమల తెలిపారు.కళాశాలలో ప్రథమ సంవత్సరం 87శాతం మంది ఉత్తీర్ణులయ్యారని, ద్వితీయ సంవత్సరం 90 శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ఎస్ ఓ తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో (బైపీసీ విభాగం)లో మాట్ల శ్రావ్యా 969 మార్కులు, మార్కులు, సీఈసీలో తోటపల్లి రజిత 952 మార్కులు సాధించినట్లు ఎస్ ఓ కమల వివరించారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో సాత్విక 471 మార్కులు, వరలక్ష్మి 471 మార్కులు సాధించారని చెప్పారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కస్తూర్బా గాంధీ అధ్యాపక బృందం అభినందించారు.అలాగే ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 25 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు, ద్వితీయ సంవత్సరంలో 58 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## ప్రైవేటు ఆసుపత్రులలో సి సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి

### అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు

### లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ చట్టరీత్యా నేరం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ప్రైవేట్ ఆస్పత్రులలో సి సెక్షన్ ప్రసవాల సంఖ్య తగ్గించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్లినికల్ ఎష్టాబ్లిషిమెంట్ యాక్ట్ ఎం.టి.పి యాక్ట్, పిసి&పి.ఎన్.డి.టి. యాక్ట్ ప్రకారం సి సెక్షన్ ప్రసవాలపై ప్రతి నెల కమీషనర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారు సమీక్ష నిర్వహిస్తున్నారని అన్నారు . నార్మల్ ప్రసవాలను ప్రోత్సహించాలని, సిసెక్షన్ 50 శాతం కంటే తక్కువ తగ్గించాలని, సరియైన కారణం లేకుండా సిసెక్షన్ చేసిన డాక్టర్ల పై చర్యలకు మెడికల్ కౌన్సిల్ కు సిఫారసు చేస్తామని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, అల్లోపతి, ఆయుష్ సంబందిత ఆసుపత్రులు, క్లీనిక్ లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. రిజిస్ట్రేషన్, రిన్యూవల్ చేయించుకోని ఆసుపత్రులలో రెగ్యులర్ గా కాని, కన్సల్టేంట్ గా ఎవరైన డాక్టర్లు పనిచేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకునే విధంగా మెడికల్ కౌన్సిల్ కు సిఫారస్ చేస్తామని అన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్దారణ చేయడం, యంటి.పి. యాక్ట్ కు విరుద్ధంగా గర్భస్రావాలు చేయడం లాంటివి చేయకూడదని, అలా చేయడం పిసి అండ్ పి.ఎన్.డి.టి యాక్ట్ , యం.టి.పి. యాక్ట్ ప్రకారం నేరం, వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో రిజిష్టర్ కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్, 2డి ఎకో పరీక్షలు నిర్వహించడం పిసి&పి.ఎన్.డి.టి యాక్ట్ చట్ట ప్రకారం నేరమని, జిల్లాలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లలో కొంతమంది స్పెషలిస్ట్ డాక్టర్ (విజిటింగ్ డాక్టర్) జిల్లా సందర్శన సమయంలో అనధికారికంగా (అనుమతులకు విరుద్ధంగా) 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తున్నారని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందని, పోర్టబుల్ స్కానింగ్ మిషన్ అనుమతి లేకుండా ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి తీసుకొనిపోయి వినియోగించడం చట్ట ప్రకారం నేరమని, సంబందిత ఆసుపత్రి పైన, ఉపయోగించిన వైద్యుని పైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, జిల్లా సందర్శనకు వచ్చు స్పెషలిస్టు డాకర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని లేనిచో పిసి అండ్ పి.ఎన్.డి.టి యాక్ట్ చట్టం క్లినికల్ ఎష్టాబ్లిషిమెంట్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి వంతెన కూలితే.. బిఆర్ఎస్ పార్టీని విమర్శిస్తారా..!

### కమిషన్లు తీసుకున్న నాయకులే విమర్శించడం విడ్డూరం



**ప్రజాపక్షం/ముత్తారం :** 2016 సంవత్సరంలో పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మానేరు నదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు మొదలు పెట్టడం జరిగిందని ఒక సంవత్సరం కాలం పాటు పనులు చురుగ్గా జరిగిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నేటి వరకు పనులు జరగకపోవడమే వంతెన గార్డర్లు ఒకవైపు వంగి సోమవారం రాత్రి కూలిపోవడానికి ప్రధాన అయితే బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం సరి కాదని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎరవెల్లి పాపారావు అన్నారు. బ్రిడ్జి కాంట్రాక్టర్ వద్ద కమిషన్ తీసుకున్న అప్పటి నాయకులే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి బిఆర్ఎస్ పార్టీపై అసత్యపు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. వంతెన నిర్మాణానికి సంబంధించిన పనులు జరిగేటప్పుడు కాంట్రాక్టర్ తో ఉంటూ కమిషన్లు తీసుకున్నది ఇప్పుడున్న కాంగ్రెస్ ఓడేడు నాయకుడు కాదా.!వంతెన సంబంధించిన వాహనాలు ఎవరి వద్ద ఉన్నాయి.? ఆ నాయకునికి సంబంధం లేని విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, రమేష్, మహేందర్, డాక్టర్ షేర్ స్వామి, దాసరి రవీందర్ గౌడ్, గణేష్, సంపత్, లాలయ్య, శ్రీరాములు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేయాలి




**ప్రజాపక్షం/రామగిరి :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటింటికి చేరవేసి పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు చందుపట్లసునీ రెడ్డి అన్నారు.బుధవారం రామగిరి మండలంలోని సెంటినరీకాలనీ బిఎంఎస్ కార్యాలయంలో బిజెపి శక్తి కేంద్రాలు బూతు అధ్యక్షుల తోసమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ని గెలిపించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి దేశ భవిష్యత్తు కోసం బిజెపి అభ్యర్థిని గెలిపించాలని అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం చేసే ధిశగా భూత్ అధ్యక్షులు పనిచేయాలని బిజెపి అధికారంలో ఉంటే దేశాన్ని అగ్రగామి దేశంగా తీర్చిదిద్దుతుందని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రజలకు సంక్షేమాన్ని చేపట్టే ధిశగా కేవలం బిజెపి పార్టీ తోటే సాధ్యమైతుందని ప్రతి కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల శాఖ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్, మండల ఇన్చార్జ్ చేలువురి సతీష్, పార్లమెంట్ ఫుల్ టైమర్ స్వామి, అసెంబ్లీ ఫుల్ టైమర్ నరేందర్ కుమార్, మెరుగు శ్రీకాంత్, పిడుగురాళ్ల రేణిగుంట్ల విజయ్, గుంద్రాతి మల్లన్న, కొప్పుల క్రాంతి, పొన్న మౌనిక, నందిని, పోన్నం శివ భూత్ అధ్యక్షులు మరియు శక్తి కేంద్ర ఇన్చార్జ్ లు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో అంబలి పంపిణీ



**ప్రజాపక్షం /రామగిరి :** ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రంలోని ఎస్. బీ. ఐ బ్యాంక్ వద్ద నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని రాష్ట్ర ఐ. టీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం సందర్శించి ప్రజలకు అంబలి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుత సేవా కార్యక్రమాలు చేపడుతూ ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అలాగే సభ్యులను అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు కొనసాగించాలని సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబును యువసేన సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు, గాండ్ల మోహన్, లల్లు,చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు జంగపల్లి సతీష్, నాయకులు మల్యాల నరేష్, రెడ్డి చైతన్య, సాయి, సంతోష్, చందు, రాజు, సాయి,మహేష్, కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్య లో ప్రజలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కళాకారుల ఎన్నికల అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ ముత్తారం :** తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం కళాకారుడు కొండ్ర వెంకన్న ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు అవగాహన సదస్సు ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామ పంచాయతీ తెనుగు పల్లె లో ఈ సందర్భంగా కళాకారులు పాట రూపంలో ఎన్నికలపై పాటలు పాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోంౠడ్ర వెంకన్న గౌడ్, దీకొండ శ్రావణ్, బుర్ర శంకర్ గౌడ్, సలెంద్ర రాజన్న ,జిన్న రమా, కన్నూరి రేణుక, తో పాటు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 13 మంది నామినేషన్లు.. 19 సెట్లు దాఖలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు బుధవారం అభ్యర్థులు, వారి తరపున ప్రతిపాదకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. 13 మంది అభ్యర్థులు, వారి తరపున ప్రతిపాదకులు 19 సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. ఈ మేరకు వారి నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు సతీమణి వెలిచాల రేఖ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి తరపున మంగ రాంచంద్రం ఒక సెట్ నామినేషన్ వేశారు. టిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరపున కరీంనగర్ సిరిసిల్ల జడ్పి చైర్మన్ కనుమల్ల విజయ, న్యాలకొండ అరుణరాఘవరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కొత్తపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పిల్లి శ్రీలతమహేష్, అక్కన్నపేట జడ్పిటిసి భూక్యా మంగ రెండో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. అదే విధంగా వినోద్ కుమార్ తరపున మూడవ సెట్ నామినేషన్‌ను సుధగోని శ్రీనాథ్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి వచ్చి దాఖలు చేశారు. వీరితో కలిపి బుధవారం కొత్తగా ఇండిపెండెంట్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎనిమిది మంది నామినేషన్లు వేశారు. ఐదుగురు 2,3 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీచైతన్య విద్యాసంస్థల విజయభేరి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఇంటర్ ఫలితాలలో కరీంనగర్‌కు చెందిన శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఈ సంధర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్‌రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విధ్యార్థులను బొకేలతో సత్కరించారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర ఫలితాలో ఎంపిసిలో బూక్య హారిక (988), జి.మహాలక్ష్మి (988), బైపిసిలో యం.వివేక్ (987), యంఇసిలో టి.హారిక (965), సిఇసిలో జె.ప్రశాంత్ (972) మార్కులు సాధించారు. మొదటి సంవత్సర ఫలితాలలో యంపిసిలో ఆర్.వైష్ణవి (468), జి.శ్రీనిత్య, బి.వర్షిత్, బి.అక్షర, యస్.విష్ణువర్ధన్ (467), 14 మంది విధ్యార్థులకు(466), బైపిసిలో యన్.భార్గవి, యస్.మేఘనశ్రీ. ఎ.అభ్యుదయ (435), యంఈసిలో ఆర్.హన్సిక (473), సిఈసిలో ఎ.మధుమిత (484) మార్కులు సాధించారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విధ్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. ప్రతి ఏడాది ఎంసెట్, నీట్, ఐఐటి, జేఈఈ తదితర పోటీ పరీక్షలలోనూ విద్యార్థులు ర్యాంకులు సాధించి శ్రీచైతన్య ఆణిముత్యాలుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

## ముగిసిన ఎంపిఎల్ క్రికెట్ టోర్నీ

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని కెవిఎస్ఆర్ మినీ క్రికెట్ స్టేడియంలో నిర్వహిస్తున్న మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ బుధవారంతో ముగిసింది. స్టార్ ఈఎన్‌టి ఛాలెంజర్స్‌తో మల్లాపూర్ లయన్స్ సంజీవన్ జట్టు తలపడగా హోరాహోరిగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో లయన్స్ సంజీవన్ జట్టు విజేతగా నిలిచింది. కాగా విజేతగా నిలిచిన జట్టుకు మాజీ సర్పంచ్ గోపిడి రాజారెడ్డి స్మారకార్థం బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, రమేష్ రెడ్డిలు 50వేల రూ.ల ప్రైజ్ మనీని బిజెపి రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి చేతుల మీదుగా అందజేశారు. గెలుపొందిన శ్రీనివాస్ రెడ్డి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నరు.

## కల్వచర్లలో ముగిసిన సప్తహాం



**ప్రజాపక్షం /రామగిరి :** రామగిరిమండలంలోని కల్వచర్ల గ్రామంలో గల ప్రముఖ పుణ్యా క్షేత్రమైన ఉమ మహేశ్వర స్వామి ఆలయం లో శివ రామ కృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో సప్తాహం వేడుకలు బుధవారం ముగిశాయి. వేడుకలు ఏడు రోజుల పాటు వైభవోపేతంగా కొనసాగాయి. భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. భజన, సంకీర్తన నిర్వ హించారు.ఆలయ కమిటీ,దాతల సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య ఆధ్వర్యంలో శివ రామ కృష్ణ భజన మండలి సభ్యులకు, అలాగే ఏడు రోజులుగా ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత కు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువా కప్పి సన్మానించారు. ఆలయ పరిసరాల్లో సేవలు అందించిన వలెంటర్ లను కూడా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/గంగాధర :** వడదెబ్బతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గంగాధర మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గంగాధర మండలం ముప్పిడి నర్సయ్యపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి విద్యాసాగర్ రెడ్డి (42) బుధవారం వ్యవసాయ పని నిమిత్తం పొలం వద్దకు వెళ్లి వచ్చిన క్రమంలో ఎండ వేడిమితో ఒక్కసారిగా స్పృహ తప్పి పడిపోగా వెంటనే కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతుడికి బార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.

## బిఎస్‌పి రాజీనామా చేసిన వాసాల రామస్వామి

**ప్రజాపక్షం/జమ్మికుంట :** బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేస్తున్నట్లు వాసాల రామస్వామి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆయనతో పాటు జమ్మికుంట మండల అధ్యక్షుడు పంజాల దిలీప్ గౌడ్, వీణవంక మండల అధ్యక్షుడు కొంగల కుమార్ యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మంద శివశంకర్, మండల కమిటీ బాధ్యులందరూ రాజీనామా చేస్తున్నట్లు బిఎస్‌పి రాష్ట్ర జిల్లా కమిటీకి రాజీనామా లేఖలను పంపించడం జరిగిందని తెలిపారు.

# కరీంనగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా వెలిచాల రాజేందర్‌రావు

### అధికారికంగా ప్రకటించిన ఎఐసిసి ప్రధాన కార్యదర్శి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిత్వంపై ఉత్కంఠకు తెరపడింది. ఎట్టకేలకు బుధవారం రాత్రి కరీంనగర్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును ఖరారు చేస్తూ ఏఐసిసి జనరల్ సెక్రటరీ కె.సి.వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా హైదరాబాద్, ఖమ్మం అభ్యర్థులను సైతం ప్రకటించారు. గురువారంతో లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియనుంది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నిక హీట్ తారాస్థాయికి చేరగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం తర్జనభర్జన పడింది.ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్టానం ఆలస్యంగానైనా సమయానికి బి ఫారం అందజేసేందుకు నిర్ణయించింది. వెలిచాల రాజేందర్ రావు మూడు రోజుల క్రితం అట్టహాసంగా మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపలి సత్యం, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జిలతో కలిసి అట్టహాసంగా నామినేషన్ వేశారు. అప్పటి వరకు కాంగ్రెస్ అధిష్టానం వెలిచాల పేరును ఖరారు చేయలేదు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థిగానే నామినేషన్ దాఖలు చేశారు. ఈ స్థానంలో అభ్యర్థి ఎంపిక అధిష్టానంకు తలనొప్పిగా మారింది. వెలిచాల రాజేందర్‌రావు, ప్రవీణ్‌రెడ్డిలు ఇద్దరూ బీ ఫారం తమకే వస్తుందంటూ ధీమా వ్యక్తం



చేశారు. మరో వైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులు ప్రవీణ్ రెడ్డికే మెండుగా ఉండగా అధిష్టానం చివరి నిమిషంలో ఏం చేస్తుందోనని ఆసక్తి నెలకొంది. ఈ విషయమై మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరుల సమావేశంలో క్లారిటీ ఇచ్చారు. వెలిచాలకే కాంగ్రెస్ టికెట్ కన్ఫార్మ్ అవుతుందని, కన్ఫ్యూజన్ లేదని స్పష్టం చేశారు. తాజాగా అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బుధవారం నామినేషన్ వేయడంతో ఆ కన్ఫ్యూజన్ మరింత బలపడింది. అయితే బీ ఫారం ఎవరికిస్తారోనని కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యింది. ఇప్పటికే వెలిచాల రాజేందర్ రావు నియోజకవర్గాల సమావేశాల్లో పాల్గొంటూ.. మార్నింగ్ వాక్‌లు, ప్రచార రథాలు ఏర్పాటు చేసుకుని తనదైన శైలిలో ప్రచారం ప్రారంభించారు. ఆయన వెన్నంటే మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు ఉంటున్నారు. అయితే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి అధిష్టానం కీలకమైన నామినేటెడ్ పదవి ఇచ్చేందుకు మొగ్గుచూపుతున్నట్లు, అందుకు ఆయన సమ్మతించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఎంపి అభ్యర్థిత్వంపై ఉత్కంఠ వీడడంతో కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో రసవత్తర పోరు మొదలుకానుంది.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో జిల్లాకు 13 వ ర్యాంక్

### సెకండ్ ఇయర్ లో 16 వ ర్యాంక్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 13 వ ర్యాంక్ వచ్చిందని డీఐఈఓ సీహెచ్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 16వ ర్యాంకు వచ్చిందని వెల్లడించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు 1331 మంది హాజరుకాగా, 599 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 45 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 272 మంది హాజరు కాగా, 87 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 31.99 ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలికలు 2211 మంది హాజరు కాగా, 1448 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.49 ఉందని తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 191 మంది హాజరు కాగా, 134 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 70.16 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో బాలురు, బాలికలు కలిసి 3542 మంది పరీక్షలకు హాజరు కాగా, 2047 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 57.79 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 463 మంది పరీక్షలకు హాజరు కాగా, 221 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 47.73 ఉందని వివరించారు.

### సెకండ్ ఇయర్ లో

ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు బాలురు 1154 మంది హాజరుకాగా, 596 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 51.65 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో సెకండ్ ఇయర్ పరీక్షలకు 235 మంది హాజరు కాగా, 117 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 49.79 ఉందని పేర్కొన్నారు. పరీక్షలకు బాలికలు 2026 మంది హాజరుకాగా, 1487 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 73.04 ఉందని డీఐఈఓ తెలిపారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు 204 మంది హాజరు కాగా, 160 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 78.43 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ సెకండ్ ఇయర్ లో బాలురు, బాలికలు కలిసి 3180 మంది పరీక్షలకు హాజరు కాగా, 2083 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.5 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 439 మంది పరీక్షలకు హాజరు కాగా, 277 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 63.1 ఉందని వివరించారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి :** ఈ నెల 25 నుంచి 27 వరకు హైదరాబాద్‌లో జరగనున్న 8వ రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు పారమిత విధ్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రితేష్ మెహతా తెలిపారు. స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విధ్యార్థిని బి.శ్రేష్ఠ, పదో తరగతి విధ్యార్థి యం.శ్రీతేజ్‌లు ఎంపికయ్యారని తెలిపారు. ఇటీవల అంబేద్కర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు విధ్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విధ్యార్థులను పాఠశాల చైర్మన్ ఇ.ప్రసాద్‌రావు ప్రత్యేకంగా అభినం



దించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్‌రావు, వియుయం ప్రసాద్, వినోద్‌రావు, ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రాము, వ్యాయామ ఉపాధ్యాయులు సాజన్, మహేష్, రాజులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కు మద్దతుగా బిజెపి శ్రేణుల ప్రచారం

**ప్రజాపక్షం/గంగాధర :** కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్‌ను గెలిపించాలని బిజెపి నాయకులు బుధవారం గంగాధర మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలో గోపాలరావుపల్లి, మధురానగర్ గ్రామాలలో మండల బిజెపి శాఖ ఆద్వర్యంలో ఉపాధి కూలీలను, రైతులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్, అందాపూర్ రాజేష్ మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పట్టిన గతే పడుతుందన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు రైతులను నిలువునా ముంచుతున్నాయే తప్ప వారి జీవితాలను బాగు చేసే ప్రయత్నాలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోల అశోక్, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడ్డు మధు, మండల ఉపాధ్యక్షులు మల్లేశం, రాములు, రాజు, రేండ్ల శ్రీనివాస్, అనిల్, భాస్కర్, వర్ష తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండలం పోతిరెడ్డపల్లి గ్రామానికి చెందిన మురహరి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సాయంగా 50 కెజిల బియ్యాన్ని అందజేశారు.

## కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపిగా గడ్డం వంశీకి అవకాశమివ్వండి

**ప్రజాపక్షం/పెగడపల్లి :** కాంగ్రెస్ పెద్దపల్లి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను అవకాశం ఇచ్చి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి కోరారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని బతికపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపర్తి శోభారాణి ఆద్వర్యంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఉపాధి హామీ కూలీల వద్దకు చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎలగొండ కృష్ణహరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలుసాని శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి రవి, సతీష్ యిన విద్యాసాగర్, ఐలయ్య, బిక్షపతి, సమ్మయ్య, చింటు తదితరులున్నారు.

## గీతాకార్మికునికి సహాయం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** గీతా కార్మికుడు తాటిచెట్టు పై నుండి ప్రమాదశవాత్తు చికిత్స పొందుతూ బీమరిదేవయ్య(55) మరణించాడు. విషయం తెలుసుకున్న ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.భాధిత కుటుంబానికి ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ చీటి లక్ష్మన్ రావ్ ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించి తన ఉదారత చాటుకున్నారు. నగదును బీఆర్ఎస్ నాయకుడు అందెసుభాష్ చేతులమీదుగా అందించినట్లుగా పేర్కొన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం

**ప్రజా పక్షం/ముత్తారం :** ఈదురు గాలుల బీభత్సానికి నేల కూలిన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా జిల్లా మండలం గరిమిళ్లపల్లి గ్రామాల మధ్య మానేరుపై నిర్మాణంలో ఉన్న వంతెన ఇటీవల నేల కూలిన విషయం విధితమే. ఈ ప్రమాదంపై ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ (సిఈ) మోహన్ నాయక్ ఉన్నతాధికారులతో బుధవారం సందర్శించి, ప్రమాదం జరిగిన తీరుపై పరిశీలించారు. వంతెన నిర్మాణం భాగంగా పిల్లర్ల గిర్డర్లు ఏర్పాటు చేసే క్రమంలో గిర్డర్ల కింద చెక్కలను కాంట్రాక్టర్ ఏర్పాటు చేశారని, అయితే దీనికి నెల కాలపరిమితి ఉంచే ఆ చెక్కలను తొ లగించి పూర్తి స్థాయి బిగించాల్సి ఉండగా, ఏళ్ల తరబడి అలాగే ఉండటంతో చెక్కలు చెదలు వచ్చి పిల్లర్లపై ఉన్న గిర్డర్లు నేల కూలాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా అంఛనా వేసినట్లు తెలిపారు. అంతేగాకుండా మొత్తం వంతెన నిర్మాణంలో 120 గిర్డర్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా, 58 గిర్డర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం మూడు గిర్టర్లు నేల కూలాయని, మిగిత గిర్డర్ల కింద కూడా ఇలాం టి చెక్కల ఏర్పాటుతోనే ఉన్నాయని, వాటిని తక్షణమే తొలగించి, పూర్తి స్థాయి బిగించాలని కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంతే గాకుండా క్వాలిటీ ఎలాంటి తప్పున్న శాఖపరమైన చర్యలుంటాయని, అవసరమైతే క్రిమినల్ కేసులు ఉంటాయని, అంతేగాకుండా సదరు కాంట్రాక్టర్ వేరే చోట పని చేస్తుండగా, అక్కడ నిధులు నుంచి దీనికి జరిగిన నష్టాన్ని వసూలు చేస్తామని హెచ్చరించారు. నాణ్యత లోపాలు ఉంటే ఆ సమయం లో ఇక్కడ విధులు నిర్వహించి, వేరే చోట ట్రాన్సఫర్ అయిన వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. సాయి కన్స్టక్షన్ వారు ఇప్పటివరకు చేసి న పనిలో 43 శాతం పనులు పూర్తి చేశారని, పనులకు సంబంధించి 21 కోట్ల పేమెంట్ చేయడం జరిగిందని తెలిపారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయవలసిన పనిని సరైన సమయంలో పూర్తి చేయకపోవడంతో జనవరిలో టర్నెట్ చేసి, కంపెనీకి సంబంధించిన 1.6 కోట్ల డిపాజిట్ని రికవరీ చేశామని తెలిపారు. చేసిన పనులకు కంపెనీ ప్రభుత్వం 60లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. అనుకున్న నిధులతో పనులు పూర్తి స్థాయిలో జరగని కారణంగా దాని బడ్జెట్ను 63 కోట్లకు పెంచడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల పనులు పెండింగ్లోప డ్డాయని చెప్పారు. ఎన్నికల కోడ్ అయిపోయిన వెంటనే ప్రారంభిస్తామని చెప్పారు.